


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, జూన్ 4, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## ఈసాలా కప్ ఆర్సీబీదే.. ఫైనల్లో పంజాబ్‌పై ఘన విజయం



ఎట్టకేలకు 18వ ప్రయత్నంలో ఆర్సీబీ ఐపీఎల్ టైటిల్ కల సాకారమైంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా పంజాబ్ కింగ్స్‌తో ఇవాళ (జూన్ 3) జరిగిన ఐపీఎల్ 2025 ఫైనల్లో ఆర్సీబీ విజయం సాధించింది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. చివరి ఓవర్‌ను అర్షదీప్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కేవలం 3 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు తీశాడు. ఇతర బౌలర్లలో జేమీసన్ 3, ఒమర్‌జాయ్, విజయ్‌కుమార్ వైశాక్, చహల్ తలో వికెట్ తీశారు. ఆర్సీబీ ఇన్నింగ్స్‌లో 35 బంతుల్లో 43 పరుగులు చేసిన విరాట్ కోహ్లినే టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగతా బ్యాటర్లలో సాల్ట్16, లివింగ్‌స్టోన్ 25, జితేశ్ శర్మ 24, మయాంక్ అగర్వాల్ 24, రజత్ పాటిదార్ 26, రొమారియో షెపర్డ్ 17, కృనాల్ పాండ్యా 4, భువనేశ్వర్ కుమార్ 1 పరుగు చేసి ఔటయ్యారు. అనంతరం 191 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పంజాబ్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 184 పరుగులకే పరిమితమై 6 పరుగుల తేడాతో పరాజయంపాలైంది. ఇన్నింగ్స్ మధ్యలో ఒత్తిడికి లోనైన పంజాబ్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి ఓటమి దిశగా సాగింది. ఆఖర్లో శశాంక్ సింగ్ (30 బంతుల్లో 61 నాటౌట్‌బీ 3 ఫోర్లు, 6 సిక్సర్లు) పంజాబ్‌ను గెలిపించేందుకు విశ్వ ప్రయత్నం చేశాడు. అయితే అప్పటకే మ్యాచ్ పంజాబ్ చేతుల్లో నుంచి జారి పోయింది. పంజాబ్ ఇన్నింగ్స్‌లో ప్రియాంశ్ ఆర్య 24, ప్రభ్‌సిమ్రన్ సింగ్ 26, జోస్ ఇంగ్లిస్ 39, శ్రేయస్ అయ్యర్ 1, నేహల్ వధేరా 15, స్టోయినిస్ 6, ఒమర్‌జాయ్ 1 పరుగు చేసి ఔటయ్యారు.ఆర్సీబీ బౌలర్లులో కృనాల్ పాండ్యా (4-0-17-2) అద్భుతంగా బౌలింగ్ చేసి పంజాబ్ చేతుల్లో నుంచి మ్యాచ్‌ను లాగేసుకున్నాడు. భువనేశ్వర్ కుమార్ 2, యశ్ దయాల్, హాజిల్‌వుడ్, షెపర్డ్ తలో వికెట్ తీసుకున్నారు. ఈ గెలుపుతో ఆర్సీబీతో పాటు ఆ జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి కల కూడా సాకారమైంది. ఐపీఎల్ ప్రారంభం నుంచి ఆర్సీబీకే ఆడుతున్న విరాట్ ఎట్టకేలకు 18వ సీజన్‌లో టైటిల్ కలను సాకారం చేసుకున్నాడు. విరాట్‌కు 18 నంబర్ మరోసారి కలిసొచ్చింది. విరాట్ జెర్సీ నంబర్ కూడా 18 అన్న విషయం? తెలిసిందే. టైటిల్ గెలిచాక విరాట్ తీవ్రమైన భావోద్వేగానికి లోనయ్యాడు.

## రేపు కేబినెట్.. పలు కీలక అంశాల చర్చ

### సీఎం అధ్యక్షతన మంత్రి మండలి సమావేశం

### కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్ కమిషన్,ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన నివేదికపై నిర్ణయం

### గౌరవ వేతనం లేకుండా ఆదర్శ రైతుల నియామకం

### ఉద్యోగుల ఆర్థికేతర అంశాల ఆమోదం.. ఒక డీఏ అయినా ఇచ్చే చాన్స్

### రాజీవ్ యువవికాసం, వానాకాలం పంటలు, ఇందిరమ్మ ఇళ్లపై కూడా...

హైదరాబాద్ : సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సమావేశం కానున్న రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశముంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర విజిలెన్స్ కమిషన్ నివేదిక, జాతీయ డ్యామ్‌ల భద్రతా ప్రాధికార సంస్థ(ఎన్‌డీఎస్ఏ) ఇచ్చిన నివేదికలపై చర్చించనున్నట్టు విశ్వసనీయ సమాచారం. భారీస్థాయిలో ఇంజనీర్లపై క్రిమినల్ చర్యలతోపాటు రికవరీ చేయాలని కమిషన్ సూచించిన విషయం విదితమే. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో ఆదర్శ రైతులను నియమించే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. రైతు వేదికలకు ఆదర్శ రైతులను ఇన్‌చార్జ్‌లుగా నియమించి, భూసార పరీక్షల నిర్వహణ కిట్లు వారి ఆధీనంలో ఉంచడం, వ్యవసాయ అంశాలపై రైతులతో అవసరమైనప్పుడల్లా సమావేశాలు నిర్వహించి వారికి సూచనలు ఇచ్చే విధంగా వీరిని నియమిస్తారంటున్నారు. ఆదర్శ రైతులకు గౌరవ వేతనం మాత్రం ఇవ్వడం సాధ్యం కాదని సీఎం స్పష్టం చేసినట్టు ప్రభుత్వ వర్గాల సమాచారం. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి ఇటీవల మంత్రులు జిల్లాల్లో పర్యటించిన సమయంలో వచ్చిన అభిప్రాయాలపై చర్చిస్తారు. పథకం ఎంపికలో ఎలాంటి పారదర్శకత కొనసాగించాలన్న దానిపై చర్చించడంతోపాటు, ఈ పథకాన్ని

(మిగతా 2వ పేజీలో)



## ప్రపంచ సుందరి పోటీల ఖర్చు రూ.30 కోట్లే

### స్పాన్సర్‌షిప్స్ ద్వారా రూ.21 కోట్లు సమకూరాయి

### మరో రూ.10 కోట్ల ఒప్పందాలు పెండింగ్‌లో ఉన్నాయి

### అవి వస్తే నయాపైసా ఖర్చు కానట్టే...

### రూ.200 కోట్ల ఖర్చంటూ ప్రతిపక్షాల తప్పుడు ఆరోపణ

### పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్: ప్రపంచ సుందరి పోటీల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.30 కోట్లు వెచ్చిస్తే..స్పాన్సర్‌షిప్ రూపంలో రూ.21 కోట్ల ఆదాయం సమకూరిందని పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. మరో రూ.10 కోట్లకు సంబంధించి స్పాన్సర్‌షిప్ ఒప్పందాలు పెండింగ్‌లో ఉన్నాయని, ఆ మొత్తం కూడా సమకూరితే ప్రభుత్వానికి నయాపైసా కూడా ఖర్చు లేకుండా ఈ అంతర్జాతీయ స్థాయి పోటీలను నిర్వహించినట్టవుతుందని చెప్పారు. మిస్ వరల్డ్ సంస్థ అవసరాలకు రూ.3 కోట్లు ఇచ్చామని, అవి కూడా ఖర్చులో

(మిగతా 2వ పేజీలో)


## 'నేతన్నకు భరోసా'కు మార్గదర్శకాలు

### బడ్జెట్‌లో రూ.48 కోట్ల కేటాయింపు: మంత్రి తుమ్మల



హైదరాబాద్: 'నేతన్నకు భరోసా' పథకానికి ఈ నెల 2న మార్గదర్శకాలను జారీ చేసినట్లు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. ఇందుకోసం రూ.48 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో భాగంగా.. జియో ట్యాగ్ చేసిన మగ్గాలపై పనిచేస్తున్న వారికి వేతన ప్రోత్సాహకం కింద.. గరిష్టంగా ఏటా నేత కార్మికులకు రూ.18,000, అనుబంధ కార్మికులకు రూ.6,000 అందించనున్నట్లు తెలిపారు. ఇందువల్ల దాదాపు 40,000 మంది చేనేత, అనుబంధ కార్మికులు లబ్ధి పొందుతారని వివరించారు. చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా రూపొందించిన యూనిక్ లోగోను జత చేయనున్నట్లు తెలిపారు. 18 ఏళ్లు నిండి జియో ట్యాగ్ చేసిన మరమగ్గాలపై పనిచేసే కార్మికులు, ప్రీలూమ్,

(మిగతా 2వ పేజీలో)



## పత్రికల గొంతు నొక్కే ఉత్తర్వు చెల్లదు

### ట్రయల్ కోర్టు ఆదేశాలను కొట్టేసిన హైకోర్టు

## సీమాంతర ఉగ్రవాదానికి కొత్త రెడ్‌లైన్

### యుద్ధంలో చిన్నచిన్న తప్పిదాలు ముఖ్యం కాదు

### అంతిమ ఫలితాన్నే పరిగణనలోకి తీసుకోవాలి.. సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్

పుణే: వెయ్యిసార్లు గాయపర్చడం ద్వారా భారత్‌ను రక్తసిక్తం చేయాలన్న విధానాన్ని పాకిస్తాన్ అమలు చేస్తోందని ఇండియా చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా సీమాంతర ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కొత్త రెడ్‌లైన్ గీశామని చెప్పారు. మంగళవారం మహారాష్ట్రలోని సావిత్రిబాయి పూలే పుణే యూనివర్సిటీలో 'భవిష్యత్తు యుద్ధాలు, యుద్ధ రీతులు' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. యుద్ధంలో జరిగిన చిన్నచిన్న తప్పిదాల కంటే అంతిమంగా ఏం సాధించామన్నదే చాలా ముఖ్యమని తేల్చిచెప్పారు. తాత్కాలిక నష్టాల కారణంగా సైన్యంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కొన్ని యుద్ధ విమానాలు కోల్పోయామంటూ తాను చేసిన ప్రకటనను కొందరు తప్పుపట్టడాన్ని జనరల్ అనిల్ చౌహాన్

(మిగతా 2వ పేజీలో)



# ప్రపంచ సుందరి పోటీల ఖర్చు రూ.30 కోట్లే

భాగంగానే చూపామని వెల్లడించారు. మంగళవా రం ఆయన సచివాలయంలో మరో మంత్రి పొన్నం ప్రభాక ర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ పోటీల రూపంలో ప్రపంచ మీడియాను తెలంగాణకు రప్పించటం ద్వారా ఇక్కడి పర్యాటక ప్రాంతాలపై ప్రపంచస్థాయిలో విస్తృత చర్చకు వీలు కల్పించామని, ఫలితంగా తెలంగాణ పర్యాట కానికి రూ.10 వేల కోట్ల విలువైన ప్రచారం లభించి ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీర్ఘకాలంలో దీని ఫలితాలు అద్భుతంగా ఉండబోతున్నాయన్నారు. పర్యాటకం, హస్తకళ లు, చేనేత ఉత్పత్తులకు మంచి ప్రమోషన్ వచ్చిందని, మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లను ప్రపంచానికి పరిచయం చేశామని, ఆ వేడుకల నిర్వహణ, ఆతి థ్యం పట్ల పోటీదారులు, మిస్ వరల్డ్ సంస్థ ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. పరిస్థితి ఇలా ఉంటే, బీఆర్ఎస్, బీజేపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై విష ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.200 కోట్లు ఖర్చు అయ్యాయంటూ కేటీఆర్, హరీశ్‌రావు తదితరులు ఆరోపిస్తున్నారని, అంత ఖర్చు ఎలా అయ్యిందో ఆధారాలు చూపాలని, తనను తెలంగాణభవ న్‌కు రమ్మన్నా, అబిడ్స్ చౌరస్తాకు రమ్మన్నా చర్చకు వస్తాన ని, నిరూపించలేకపోతే అంత ఖర్చు కాలేదని ఒప్పుకొని ముక్కు నేలకురాయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో టూరిజం ప్రమోషన్ కార్యక్రమాలకు రూ.115 కోట్లకు పైగా ఖర్చు చేశారని, దానివల్ల ఎన్ని ఉద్యోగాలు వచ్చాయో తెలపాలని, ఇప్పుడు తాము ఇంత పెద్ద ఈవెంట్‌ను దాదాపు ఖర్చు లేకుండా నిర్వహించగలిగామని వెల్లడించారు. చౌమొహల్లా ప్యాలెస్ డిన్నర్‌లో ఒక్కో ప్లేట్ భోజనం ఖరీదు రూ.లక్ష అని, సుందరీమణులకు 30 తులాలు చొప్పున బంగారం ఇచ్చారని తప్పుడు వార్తలు రాయించారన్నారు. చౌమొహల్లా ప్యాలెస్ డిన్నర్‌కు ఫైవ్ స్టార్ హోటల్ నుంచి భోజనం తెప్పించామని, ఒక్కో ప్లేట్ ఖర్చు రూ.8,200 మాత్రమే అయ్యిందని చెప్పారు.



ఐఏఎస్ అధికారులతో కాళ్లు మొక్కించుకున్న ఘనత కేసీఆర్ దేనని అన్నారు. పోటీదారులకు పిసరు కూడా బంగారం ఇవ్వలేదని పేర్కొన్నారు. తనపట్ల అభ్యంతరకరంగా వ్యవహరించారంటూ మిస్ ఇంగ్లండ్ మిల్లామ్యాగీ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని, ఆమె ఆరోపణలే నిజమైతే మిగతా 108 మంది పోటీదారులు చివరి వరకు సంతృప్తిగా, సంతోషంగా ఎలా ఉండగలిగారని ప్రశ్నించారు. తాము మళ్లీ హైదరాబాద్‌కు వస్తామని, తమ జీవితంలో హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం ఉంటుందని వారు చెప్పారని గుర్తు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మిస్ వరల్డ్ పోటీలు విజయవంతం కావటంతో ఓర్వలేకనే ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయన్నారు. వారి పార్టీల్లోని సమస్యలపై ప్రజల దృష్టి మరల్చేందుకు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నా రని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, పర్యాటకశాఖ డైరెక్టర్ హన్మంతు జండగే, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ కె.లక్ష్మి పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం సంపూర్ణ సహకారాన్ని అందిస్తా

### ::: రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు



ఎల్బీనగర్, 3 జూన్ : తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో పోరాట గడ్డగా పేరుగాంచినటువంటి ఎల్బీనగర్ ప్రాంతం సంపూర్ణ ప్రజా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిచ్చేయంతో నిధులు మంజూరు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందని రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ మల్లికార్జున్ నగర్ కాలనీలో రూ.45.85 లక్షలతో అభివృద్ధి చేసిన పార్కు, సీసీ రోడ్లు, చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీలో సుమారు ఒక కోటి 17 లక్షల జిహెచ్ఎంసి నిధులతో నిర్మించిన కమిటీ హాల్ ను ముఖ్యఅతిథిగా హాజరై మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్తా, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, చంపా పేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డిలతో కలిసి మంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. మహానగరంలో రూ.10 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేస్తామని, కేటాయింపులకే పరిమితం కాకుండా తాము అభివృద్ధి చేసి చూపిస్తున్నామన్నారు. నగరానికి విద్య, ఉద్యోగ, వ్యాపార ఇతర పనుల నిమిత్తం వలస వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎవరు ఎన్ని విమర్శలు చేసినా పట్టింపులేకుండా ముందుకు వెళతామన్నారు. గత పాలకుల అనాలోచిత నిర్ణయాల వలన ఏడు లక్షల కోట్లకు వడ్డీలు కడుతున్నామని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిధులు సమాకూరుస్తామని మంత్రి తెలిపారు. అభివృద్ధిలో భాగంగా అర్థవంతమైన ఆర్థిక వనరులుగా మారుస్తామని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధిలో ముందుకు వెళుతున్నందునే హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టడానికి ఇతర దేశాల నుండి వస్తున్నారని తెలిపారు. రానున్న కాలంలో భైరామల్ గూడ చెరువుకు నిధులు విడుదల చేస్తామని తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం మంచినీరు, డ్రైనేజి, సీవరేజి అభివృద్ధి చేయడానికి రాబోవు రెండు దశబ్దాలు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తామని త్వరలో సీఎం ఆధ్వర్యంలో భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు సేవ చేసే భాగ్యం అందరికీ కలగదని, ప్రజలు ఇచ్చినటువంటి బాధ్యతను సక్రమంగా నిర్వహించినప్పుడే చేపట్టిన పదవికి సార్థకత ఏర్పడుతుందని ఎంపీ పేర్కొన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి రాజకీయ వ్యవస్థలో నాయకులు కలిసినప్పుడు మాట్లాడుకోకుండా ఉండే సంస్కృతి మంచింది కాదన్నారు. మానవ సంబంధాలు ముఖ్యమని, సంకుచిత ఆలోచనలు మానుకోవాలని రాజకీయ నాయకులకు ఎంపీ సూచించారు. కేంద్రం, రాష్ట్రం ప్రభుత్వాలు ప్రజల సొమ్ముకు కాపలాదారులు మాత్రమేనని, మేమిచ్చినం.. మేమిచ్చినం అనుకోవడం మంచిది కాదన్నారు. తాను ఇప్పటికీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎదురుపడ్డా, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ ఎదురుపడ్డా నమస్కారం చేస్తానని, గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు సాయంత్రం ఏపార్టీ ఎమ్మెల్యే అయినా ఆయనను కలిసే అవకాశం ఉండేదని ఈటెల గుర్తు చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా ప్రజాప్రతినిధులతో మీటింగ్ పెట్టాలని శ్రీధర్ బాబును కోరుతున్నానన్నారు. ప్రజా సమస్యల కోసం ఎక్కడికైనా పోతానని, ఎవరి భాధ్యత వారు నెరవేర్చాలని ఈటల సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, మార్కెట్ డైరెక్టర్లు బుడ్డ సత్యనారాయణ, అశోక్ గౌడ్, గోపాల్ ముదిరాజ్, మద్ది కరుణాకర్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పూల నాగరాజు, మల్లికార్జున్ నగర్ కాలనీ ప్రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ వై.ప్రేమ్ కుమార్, ఎండి నిరంజన్, జి వెంకటరెడ్డి, జి వెంకటేశ్వర్లు, ఎండి యూసుఫ్, ఎం ప్రభాకర్ రావు, కే సాయి చరణ్, జి రాజేందర్ రెడ్డి, ఎండి మహబూబ్, జె అంజయ్య, ఎండి షరీఫ్, ఈసీ సభ్యులు, మాధవ నగర్ కాలనీ అధ్యక్షుడు హన్మంతరెడ్డి, కార్యదర్శి బెనర్జీ, ఉపాధ్యక్షురాలు అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌పై రాహుల్ సంచలన వ్యాఖ్యలు

భోపాల్: ఆపరేషన్ సిందూర్‌పై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో జరిగిన పార్టీ సమావేశంలో మాట్లాడుతూ.. ట్రంప్ బెదిరింపులకు ప్రధాని మోదీ లొంగిపోయారని.. నరేందర్.. సరెండర్ అనగానే భయపడ్డారు అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ప్రకటించారంటూ మండిపడ్డారు. 1971 సంక్షోభ సమయంలో మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ నిర్ణయాత్మక వైఖరిని ప్రస్తావిస్తూ... ఇందిరాగాంధీ ఎవరికీ భయపడలేదన్నారు. యూఎస్ సెవెంత్ ఫ్లీట్ ముందుకు సాగినప్పుడు ఆమె నేను చేయవలసినది చేస్తానంటూ గట్టిగా చెప్పారంటూ రాహుల్ గుర్తు చేశారు. సరెండర్ కావడం బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలకు అలవాటే అంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వారికి లొంగిపోయే లేఖలు రాసే అలవాటు ఉందంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ లొంగిపోదు. గాంధీజీ, నెహ్రూజీ, సర్దార్ పటేల్.. వీరు లొంగిపోయే వ్యక్తులు కాదు, అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తులు " అంటూ రాహుల్ చెప్పుకొచ్చారు.

# కమల్ హాసన్‌కు కర్ణాటక హైకోర్టు చివాట్లు



,బెంగళూరు: ప్రముఖ నటుడు కమల్ హాసన్‌ను కర్ణాటక హైకోర్టు చివాట్లు పెట్టింది. 'మీరేమైనా చరిత్రకారులా అంటూ మండిపడింది. ప్రజలకు క్షమాపణలు చెబితే సరిపోతుంది కదా. కానీ మీరు రక్షణ కావాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారని వ్యాఖ్యానించింది. జూన్ 5న థగ్‌లైఫ్ సినిమా విడుదల కావాల్సి ఉంది. అయితే కన్నడ భాష.. తమిళం నుంచి పుట్టిందని కమల్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. దీంతో థగ్‌లైఫ్ సినిమా విడుదలను అడ్డుకుంటామంటూ కన్నడ మద్దతు దారులు ఆయనకు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో కర్ణాటకలో థగ్‌లైఫ్ సినిమాకు ఎలాంటి అడ్డంకులు లేకుండా రక్షణ కల్పించాలని కోరుతూ కమల్ హాసన్ కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్లపై కర్ణాటక హైకోర్టు విచారణ చేపట్టింది. విచారణలో భాగంగా కమల్ హాసన్‌పై కర్ణాటక హైకోర్టు ధర్మాసనం సీరియస్ అయ్యింది. 'మీరు కమల్ హాసన్ అయితే కావొచ్చు ప్రజల మనోభావాలు దెబ్బ తీయొచ్చా?. ప్రజలు మిమ్మల్ని క్షమాపణలు చెప్పమనే కోరారు.. కానీ మీరు థగ్ లైఫ్ సినిమా విడుదల విషయంలో రక్షణ కల్పించాలని ఇక్కడి వచ్చారు. సినిమా సాఫీగా విడుదల కావాలంటే క్షమాపణ చెబితే సరిపోతుంది కదా. మీరు కన్నడ భాష.. తమిళం నుంచి పుట్టిందని స్టేట్మెంట్ ఎలా ఇస్తారని ప్రశ్నిస్తూ.. ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది. కన్నడిగుల మనోభావాలో తక్కువగా అంచనా వేశారు. 75ఏళ్ల క్రితం ఇలాంటి వ్యాఖ్యలే చేసినా శ్రీరాజగోపాలకృష్ణ చార్య క్షమాపణలు చెప్పారు. మీరూ క్షమాపణలు చెప్పండి అని సూచించింది. అందుకు తన స్టేట్మెంట్‌ను తప్పుగా అర్థం చేసుకున్నారంటూ కమల్ హాసన్ తరుపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు కమల్ హాసన్ తప్పుని సరిగా ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సిందేనని సూచించింది.




# 'పుర' వార్డుల పునర్విభజనకు షెడ్యూల్ విడుదల

**18 కొత్త మునిసిపాలిటీలు,**

**5 పాత కార్పొరేషన్లు, 7 పాత మునిసిపాలిటీలు**

**జూన్ 21లోపు ప్రక్రియ పూర్తి కావాలంటూ ఉత్తర్వులు**

**ఔటర్ రింగ్‌రోడ్డు లోపలి మునిసిపాలిటీలకు మినహాయింపు**

హైదరాబాద్: రాష్ట్రంలోని 30 మునిసిపల్ వార్డుల విభజనకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. ఇందులో 18 కొత్త మునిసిపాలిటీలు కాగా, మిగతావి పాత కార్పొ రేషన్లు, మునిసిపాలిటీలు. మునిసిపల్ పరిపాలన విభాగం ఆధ్వర్యంలో వార్డుల విభజన ప్రక్రియ మంగళవారం నుంచి జూన్ 21 వరకు పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించింది. ఈ మేరకు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ రెండు ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఉన్న మునిసిపాలిటీల్లో కొత్త ప్రాంతాల కలయికతోపాటు, కొత్తగా ఏర్పాటైన మునిసిపాలిటీల్లో వార్డుల పునర్విభజన చేపట్టనున్నారు. కాగా ఔటర్ రింగురోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలో ఉన్న 13 మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల పునర్విభజన జోలికి వెళ్లలేదు. ఓఆర్ఆర్ లోపలి కార్పొరేషన్లు, మునిసిపాలిటీలను కలిపి కొత్తగా మూడు కార్పొరేషన్లుగా మార్చాలని యోచిస్తున్న నేపథ్యంలో వాటి జోలికి వెళ్లలేదు. 21లోపు వార్డుల విభజన: 18 కొత్త మునిసిపాలిటీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశాల్లోనే చ ట్టం చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయా ముని సిపాలిటీలకు వార్డుల సంఖ్యను పురపాలక శాఖ ప్రతిపాదించింది. ఈ మేరకు ఆయా మునిసిపాలిటీల్లో వార్డుల విభజన పూర్తి చేయాలి. ప్రస్తుతం ఉన్న ఐదు కార్పొరేషన్లు, ఏడు మునిసిపాలిటీల్లోనూ వార్డుల సంఖ్య పెంచాల్సి ఉంది. ఈ ప్రక్రియ ఈ నెల 21వ తేదీలోపు పూర్తి చేయాలి.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికపై భువనగిరి జిల్లా ప్రజల ఆందోళన!

### భువనగిరి మండలంలో నిరుపేదలకు అందని ఇందిరమ్మ ఇండ్లు!

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆరోపణ



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలకు అందడం లేదని బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తెలిపారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదని భువనగిరి మండలంలో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే వరకు ఎలాంటి భూమి పూజ చేయరాదని తెలిపారు, భువనగిరి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 5 6 ఎకరాలు ఉన్న వ్యక్తులకు, సొంత ఇల్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించారని, భువనగిరి మండలంలోని ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ప్రజా ప్రభుత్వం చెప్పుకునే మీరు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని తెలిపారు ఇదే ధోరణితో మీరు కొనసాగితే భువనగిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

# రేపు కేబినెట్.. పలు కీలక అంశాల చర్చ

ఎప్పటి నుంచి ప్రారంభించాలన్న దానిపై మంత్రివర్గ స్పష్టత ఇవ్వనున్నట్టు తెలిసింది. ఉద్యోగులు ఆందోళన బాటలో ఉన్న సమయంలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్ నేతృత్వంలో లోకేశ్‌కుమార్, కృష్ణభాస్కర్‌ల ఆధ్వర్యంలో ప్రభుత్వం కమిటీని నియమించిన విషయం విదితమే. ఈ కమిటీ గతవారంలోనే తన నివేదికను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అందించింది. ఈ నివేదికపై చర్చించి ఆర్థికపరమైన భారం పడే అంశాలను ప్రస్తుతానికి పక్కనపెట్టి, ఆర్థికేతర అంశాలను ఆమోదించేలా చర్చించనున్నట్టు తెలిసింది. అయితే ఐదు కరువు భత్యాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని క్లియర్ చేయాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఒక డీఏ అయినా క్లియర్ చేసే అవకాశం లేకపోలేదన్న చర్చ జరుగుతోంది. వానాకాలం పంటల అంశం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొనసాగుతున్న తీరుపై కూడా చర్చించే అవకాశముంది. వాస్తవంగా జూన్ 2వ తేదీన కనీసం వంద ఇళ్లను ప్రారంభిస్తామని అధికారులు స్పష్టం చేసినా, అందుకు సంబంధించి ఎలాంటి కార్యక్రమాలు చోటుచేసుకోని విషయం విదితమే.

# 'నేతన్నకు భరోసా'కు మార్గదర్శకాలు

ప్రిపరేటరీ పనులైన.. డైయింగ్, టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ తదితర అనుబంధ పనులు చేసే కార్మికులు, వార్షికాదాయంలో చేనేత వృత్తి ద్వారా కనీసం 50 శాతం ఆర్జిస్తున్న వారు అర్హులని పేర్కొన్నారు. ఈ పథకం కింద జియో ట్యాగ్ చేసిన మగ్గాల ద్వారా కనీసం 50 శాతం కంటే ఎక్కువ వార్పులు పూర్తి చేసిన వారికి నేరుగా వేతన ప్రోత్సాహకం కింద.. ఏటా రెండు విడతలుగా (ఏప్రిల్ నుండి సెప్టెంబర్, అక్టోబర్ నుండి మార్చి) బ్యాంకు ఖాతాలోకి నేత కార్మికునికి రూ.9,000, అనుబంధ కార్మికునికి రూ.3,000 జమ చేయనున్నట్లు వివరించారు. కాగా, మొదటి విడతలో 50 శాతం వార్పులు పూర్తి చేయని వారు, రెండో విడతలో పూర్తి చేసినట్లయితే మొత్తం ప్రోత్సాహకాన్ని.. సంవత్సరాంతంలో చేనేత, అనుబంధ కార్మికులకు అందించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.

# పత్రికల గొంతు నొక్కే ఉత్తర్వు చెల్లదు

హైదరాబాద్: పత్రికల గొంతు నొక్కేలా ఎలాంటి ఆదేశాలు ఇవ్వడం చెల్లదని హైకోర్టు అభిప్రాయపడింది. జాతీయ భద్రతతోపాటు ఇతర కొన్ని ప్రమాదకర సందర్భాల్లో మాత్రమే గ్యాగ్ ఆర్డర్ జారీ చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పును ప్రస్తావించింది. 2022లో ఓ వెబ్‌సైట్, యూట్యూబ్ చానల్‌పై ట్రయల్ కోర్టు ఇచ్చిన గ్యాగ్ ఉత్తర్వును కొట్టేసింది. తమకు వ్యతిరేకంగా అవమానకరమైన, అపవాదు తీసుకొచ్చేలా ఓ వెబ్‌సైట్‌లో వీడియోలు, చిత్రాలు, నివేదికలు, ప్రచురణలు, వ్యంగ్య చిత్రాలు ప్రచురించడాన్ని, ప్రసారం చేయడాన్ని నిలిపివేయాలని కోరుతూ మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ కూకట్‌పల్లి కోర్టును ఆశ్రయించింది. ట్రయల్ కోర్టు మేఘాకు అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేసింది. 2022 డిసెంబర్ 2న కూకట్‌పల్లి కోర్టు ఇచ్చిన ఈ గ్యాగ్ అర్డర్‌ను సవాల్ చేస్తూ వెబ్‌సైట్, యూట్యూబ్ నిర్వాహకులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పత్రికా స్వేచ్ఛను అడ్డుకొనేలా ఇచ్చిన ఆదేశాలను కొట్టేయాలని కోరారు. కింది కోర్టు ఇచ్చిన ఉత్తర్వు రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ), 19 (1) (జీ)లను ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ టి.వినోద్‌కుమార్, జస్టిస్ పి. శ్రీసుధ ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది. ట్రయల్ కోర్టు జారీ చేసిన అభ్యంతరకరమైన ఉత్తర్వును కొట్టేస్తున్నామని స్పష్టం చేసింది.

# సీమాంతర ఉగ్రవాదానికి కొత్త రెడ్‌లైన్

ఖండించారు. మనవైపు జరిగిన నష్టం గురించి మీడియా ప్రతినిధులు అడిగినప్పుడు స్పందించానని చెప్పారు. ఇలాంటి చిన్నపాటి నష్టాలకు ఏమాత్రం ప్రాధాన్యం లేదని, ఫలితాన్నే పరిగణనలోకి తీసుకోవాలని అప్పుడే స్పష్టంచేశానని ఉద్ఘాటించారు. శత్రువు పట్ల మన ప్రతిస్పందన ఎలా ఉందన్నదే కీలకమని వ్యాఖ్యానించారు. జరిగిన నష్టం గురించి, అంకెల గురించి మాట్లాడుకోవడం సరైంది కాదన్నారు. యుద్ధంలో ఎలాంటి నష్టం జరిగినా సైన్యం నైతిక స్థైర్యం కాపాడుకోవాలన్నారు. యుద్ధం, హింస ఉన్నచోట రాజకీయ జోక్యం కూడా ఉంటుందని తెలియజేశారు. ఆపరేషన్ సిందూర్‌లోనూ అదే జరిగిందని చెప్పారు. పహల్గాం ఉగ్రవాద దాడి కంటే కొన్ని వారాల ముందు పాకిస్తాన్ సైన్యాధిపతి జనరల్ అసీం మునీర్ భారత్‌కు, హిందువులకు వ్యతిరేకంగా విషం కక్కా రని అనిల్ చౌహాన్ గుర్తు చేశారు. భారత్ పట్ల దశాబ్దాలుగా కొనసా గుతున్న పాకిస్తాన్ విద్వేషాన్ని ఆయన మాటలు ప్రతిబింబించాయని తెలిపారు. భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ఎగదోస్తే ఇకపై తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్‌కు తెలి యజెప్పామని పేర్కొన్నారు. ఉగ్రవాద దాడులకు, అణు బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. 48 గంటలపాటు నిర్విరామంగా దాడులు చేసి ఇండియాను ఓడించాలని ప్రణాళిక సిద్ధం చేసిన పాకిస్తాన్ కేవలం 8 గంటల్లోనే చేతులెత్తేసిందని అనిల్ చౌహాన్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ దాడులను తట్టుకోలేక పాకిస్తాన్ కాళ్లబేరానికి వచ్చిందని పేర్కొన్నారు. ఆ ఆపరేషన్ ఇంకా కొనసాగితే చావుదెబ్బ తప్పదన్న సంగతికి పాక్‌కు తెలిసిపోయిందని వెల్లడించారు. కాల్పుల విరమణ, చర్చల ప్రతిపాదన తొలుత పాకిస్తాన్ నుంచే వచ్చిందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్‌పై నిర్ణయాత్మక విజయం సాధించామని మరో సారి తేల్చిచెప్పారు. పాకిస్తాన్‌కు 'ఇన్నింగ్స్ డిఫీట్' మిగిలిందని అన్నారు. ఈ ఆపరేషన్ ఇంకా ముగిసిపోలేదని, పాకిస్తాన్‌తో ఘర్షణ తాత్కాలికంగా ఆగిపోయిందని తెలిపారు.




## ప్రైవేటు పాఠశాలల బస్సులు

## ఫిట్ నెస్ లేకుంటే చర్యలు తీసుకుంటాం

మిర్యాలగూడ జూన్ 3:-( వార్త మిర్రర్)

మిర్యాలగూడ రవాణా శాఖ డివిజన్ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలు ఈ నెల 12న ప్రారంభం కానున్న దృష్టిలో ఉంచుకుని బస్సుల ఫిట్ నెస్ ను తనిఖీలు మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్. వీరస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగళవారం విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ రవాణా శాఖ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో సుమారు 250 స్కూల్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ప్రతి సంవత్సరం బస్సు యంత్రాలు, బాడీ పూర్తిగా నడిపే విధంగా ఉన్నాయా లేవా అని పరిశీలనలో భాగంగా పరిశీలిస్తున్నామని ఇప్పటివరకు సుమారు 71 బస్సుల కండిషన్ ను పరిశీలించి లోటుపాట్లుంటే పాఠశాల బస్సు యజమానులకు తెలియ జేసి సరి చేసుకోవాలని కోరుతున్నామన్నారు. కండిషన్లో ఉన్న బస్సులను రోడ్డుపై తిరిగేందుకు అనుమతి ఇస్తున్నామని తెలిపారు. విద్యాసంవత్సరం ఈ నెల 12న ప్రారంభం కానున్న దృష్ట్యా బస్సులున్న పాఠశాలలు, ఇంజనీరింగ్ కళాశాల యజమానులు ఫిట్నెస్ ధృవీకరణ తప్పని సరిగా పొందాలని ఆయన కోరారు. ఇంకా 9 రోజుల గడువు ఉందని ఫిట్నెస్ పొందకుండా రోడ్డుపైకి వచ్చే స్కూలు బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## భూభారతి చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

### భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

### రెవిన్యూ అధికారులు

మాదాపూర్ వార్త మిర్రర్ : ఏవైనా భూ సమస్యలు ఉంటే భూ భారతి ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలినీ రెవిన్యూ అధికారులు శేరిలింగంపల్లి డిప్యూటీ తహసీల్దార్ దిలీప్, అర్ ఐ. శ్రీనివాస్ , సీనియర్ అసిస్టెంట్ మహేష్, సుబ్బు లు తెలిపారు. మంగళవారం నాడు మండల పరిధిలోనీ మాదాపూర్ వార్డ్ కార్యాలయం లో అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ గ్రామనా ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నారని ప్రతిఒక్కరూ క్షేత్రస్థాయిలో వారికి ఉన్నటువంటి సమస్యను సంబంధిత అధికారులకు తెలిపినట్లైతే సమస్యను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టం రూపొందించారనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టాన్ని ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రాజకీయాలకతీతంగా అందరూ వినియోగించుకోవాలని కోరారు.



## బాపూజీ నగర్ మురుగు కాలువలు శుభ్రం చేయించిన మాజీ కౌన్సిలర్లు

మిర్యాలగూడ జూన్ 3:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం ఉమ్మడి బాపూజీ నగర్ లో పాత డ్రైనేజీ కాలువ శిధిల వ్యవస్థలో చేరి డ్రైనేజీ మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. రోడ్డు వెంబడి ఇళ్ల ముందు మురికినీరు ప్రవహిస్తుండడంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. మురికి నీరు నిలిచి ఉన్న విషయాన్ని ఉమ్మడి బాపూజీ నగర్ కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్లు పాతూరి ప్రసాద్, కొమ్మన నాగలక్ష్మి, సోషల్ మీడియా టౌన్ కన్వీనర్ పాతూరి శరత్ లు విషయాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పారిశుధ్య సిబ్బందితో ఉమ్మడి బాపూజీనగర్ కాలనీకు వచ్చి డ్రైన్ కాలువలో ఉన్న పూడికను చెత్తచెదారాన్ని పిచ్చి మొక్కలను తొలగించారు. వెంటనే స్పందించిన జవాన్ నాగరాజు మున్సిపల్ సిబ్బందికి ఉమ్మడి బాపూజీ నగర్ కాలనీ వాసుల తరఫున ప్రసాద్, నాగలక్ష్మి, శరత్ లు, కృతజ్ఞతలు తెలిపారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

కల్వకుర్తి జూన్ 3 వార్త మిర్రర్ ప్రతినిధి:- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతం అన్నారు. మంగళవారం కల్వకుర్తి మండలం రఘుపతిపేట లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను స్థానిక అధికారులతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు, చేపట్టాల్సిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిజమైన నిరుపేదలకే మంజూరు చేయడం జరుగుతుందని ఎలాంటి అవకతవకలకు పాల్పడిన చర్యలు ఉంటాయని తెలియజేశారు. అనంతరం మండలంలో ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయి వాటి పురోగతి పై చర్చించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి సంగప్ప, హౌసింగ్ డిఇ హర్య నాయక్, హౌసింగ్ డియం గౌతమ్, ఎంపీడీవో వెంకట్ రాములు, కార్యదర్శి భారతమ్మ పాల్గొన్నారు.

# అండర్ పాస్ బ్రిడ్జి సమస్యను శాశ్వత పరిష్కారం లేదా?

## బిఆర్ఎస్ నేత రవియాదవ్ డిమాండ్.

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : పాపిరెడ్డికాలని చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలో నిండిన వర్షపు నీటిని పర్యవేక్షించిన బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రవి యాదవ్ పర్యవేక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శేరిలింగంపల్లి 106 డివిజన్ లో సకల సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్న మీసాలకు సంపంగి నూనె రాసుకున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ కొమ్ము కాస్తూ చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలో నిలిచిన తొలగించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు, ప్రజల సమస్యలు పరిష్కరించకుండా జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ తో పాటు డిప్యూటీ కమిషనర్ వ్యవహారం ప్రజలకు నచ్చడం లేదని తెలుస్తోంద న్నారు. ఆరంభ టౌన్షిప్ లో స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అందులో కాలువ తీసి గోపి చెరువు తూముని మూసివేశాడని తెలిపారు. గోపీ చెరువును మినీ ట్యాంకుబండ్ గా మారుస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మినీ ట్యాంక్ బండ్ డబ్బులను సొంత ప్రయోజనాలకు వాడుకున్నాడని దుయ్యబట్టారు, రాజీవ్ గృహ కల్పలో కనీసం వాహనాల పార్కింగ్ లేకుండా విచ్చలవిడిగా నిర్మాణాలు చేపట్టడంతో వాహన యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రాత్రి సమయాలలో గంజాయి మత్తు తాగే కొంతమంది యువకులు రాత్రి రెండు మూడు గంటల సమయంలో రోడ్లపై తిరుగుతున్న పోలీసులు పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబడ్డారు, సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రవి యాదవ్ సొంత ఖర్చులతో



తక్షణమే చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలో నిలిచిపోయిన మురికి నీటిని ఆయిల్ ఇంజన్ల ద్వారా తొలగించడానికి పంపులు ఫిట్టింగ్ చేసి సిద్ధం చేశారు, నిత్యం ఐ.టి ఉద్యోగుల రద్దీతో ఉండే ప్రాంతం శాశ్వత పరిష్కారం చేస్తే ఉద్యోగస్తులకు వాహన యజమానులకు ఇబ్బందులు కలగకుండా ఉంటాయని పేర్కొన్నారు, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్వప్రయోజనాలు చూసుకుంటూ ప్రజా ప్రయోజనాల ను గాలికోది లేశారు అని అన్నారు, ఈ కార్యక్రమంలో రవికుమార్ యాదవ్ తో పాటు పార్టీ నాయకులు, ప్రజలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలం ఫెన్సింగ్ కూల్చివేసి కబ్జాకు యత్నం

### స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ స్తంభాల ఏర్పాటుకు యత్నం

### శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, చందానగర్ డిప్యూటీ కమిషనర్లకు ఫిర్యాదు

### ఫెన్సింగ్ కూల్చివేతపై క్రిమినల్ కేసు నమోదుకు డిప్యూటీ కమిషనర్ ఆదేశం



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లో కేటాయించిన భూమిలోకి అక్రమంగా ప్రవేశించిన కబ్జాదారులు స్థలం చుట్టూ రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను తొలగించారు. స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ అధికారులు స్తంభాల నిర్మాణ పనులు చేపట్టాగా, సమాచారం అందుకున్న శేరిలింగంపల్లి జర్నలిస్టులు పనులను అడ్డుకొని విషయాన్ని మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీ, చందానగర్ డిప్యూటీ కమిషనర్, చందానగర్ కార్పొరేటర్ ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లోని సర్వే నెంబర్ 174 లో 1 ఎకరా స్థలాన్ని గతంలోనే కేటాయించిన విషయం తెలిసిందే. రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించి, పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేసిన ఈ స్థలం చుట్టూ జర్నలిస్టులు ఖడీలు ఏర్పాటు చేసి రక్షణ కోసం ఫెన్సింగ్ వేశారు. సోమవారం కొంతమంది కబ్జాదారులు ఫెన్సింగ్ కూల్చివేసి జర్నలిస్టుల ఇళ్ల స్థలంలోకి అక్రమంగా ప్రవేశించారు. దీంతోపాటు ఈ స్థలానికి పక్కనే ఉన్న ప్రైవేట్ స్థలంలో



ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి, జర్నలిస్టుల ఇళ్ల స్థలం మధ్యలో నుంచి స్తంభాలను ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు పనులు చేపట్టారు. విషయం తెలుసుకున్న జర్నలిస్టులు విద్యుత్ శాఖ అధికారుల పనులను అడ్డుకొని మంగళవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారుల తీరుపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి తమ స్థలంలో స్తంభాలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని ఏడీఈని ప్రశ్నించారు. దీంతో తప్పు తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు నాటిన స్తంభాలను తొలగించడంతో పాటు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫెన్సింగ్ కూల్చివేతపై శేరిలింగంపల్లి జర్నలిస్టులు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఫెన్సింగ్ కూల్చివేసిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చందానగర్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ల నాయకులు, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం

### వాగుపై వంతెన నిర్మాణ పనులకు ప్రారంభించిన ఆర్ అండ్ బి అధికారులు



సంస్థాన్ నారాయణపూర్ జూన్ 4:( వార్త మిర్రర్ ) నారాయణపురం మండలం జనగాం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పక్కన ఉన్న వాగుపై వంతెన నిర్మాణానికి సంబంధించిన కొలతలు తీసే ప్రక్రియ ప్రారంభమైంది. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం ఈరోజు ఈ వంతెనను పూర్తి చేయడానికి ఆర్ అండ్ బి అధికారి డిఈ ప్రయత్నాలు చేస్తున్నారు. జనగాం నుండి సంస్థాన్ నారాయణ్‌పూర్ వెళ్ళే దారిలో ఉన్న వాగును దాటాలంటే ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా ఉంది. అదేవిధంగా వర్ష వచ్చింది అంటే వాగులో మురికి నీరు చేరి నీళ్లు నిలవడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ప్రయాణికులకు నానా తిప్పలు తప్పవు. గ్రామంలోని నాయకుల విద్యార్థుల, ప్రయాణికుల విజ్ఞప్తి మెరకు మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ ఆదేశానుసారం ఆర్ అండ్ బి డిఈ గ్రామ నాయకులతో కలిసి వంతెన నిర్మాణ పనులకు కొలతలు తీసే ప్రక్రియ ప్రారంభించారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి పక్క కొలతలో త్వరలో వంతెన నిర్మాణ



పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుంది అని తెలిపారు. వాగుపై వంతెన నిర్మాణ పనులు ప్రారంభం పనులు మొదలు పెట్టడంతో గ్రామస్తులు విద్యార్థులు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ మునుగోడు నియోజకవర్గ రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి, మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎండీ కాలేక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య, మంచాల దశరథ, మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర సగర సంఘం రథసారథి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన- నల్లగొండ జిల్లా సగర సంఘం నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సగర సంఘం రథసారధి ఉప్పరి శేఖర్ సాగర జన్మదినం సందర్భంగా నల్లగొండ జిల్లా సగర సంఘం నాయకులు ఉప్పరి శేఖర్ సగర నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా సగర సంఘం నాయకులు రాష్ట్ర నాయకులు కల్లెట్ల మారయ్య సాగర్, లక్ష్మణ్ సాగర్, గంట కృష్ణ సాగర్, రవికుమార్ సాగర్, రాము సాగర్, కర్ణాకర్ సాగర్, వెంకటేష్ సాగర్ మాట్లాడుతూ సగర జాతి సంక్షేమం కోసం, సగర సంఘం బలోపేతంకై నిత్యం కృషి చేస్తూ, సగర జాతి కి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని, రాజకీయంగా సగరులు ఎదగాలని నిరంతరం పోరాడుతున్న మా రాష్ట్ర రథసారధి ఆయురారోగ్యాలతో ఉండాలని సగర సంఘానికి హరిత ఉత్సాహంతో సేవలు చేయాలని అన్నారు



## రాష్ట్రంలో ఈ అకాడమిక్ సంవత్సరం లోనే

# సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలి

### తెలంగాణ భవన్ ప్రజావాణి లో చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేత

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ భవన్ ప్రజావాణి కార్యక్రమంలో చైర్మన్ జి చిన్నారెడ్డి మరియు దివ్య ఐఏఎస్ గార్లకు సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామ్ లో ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులు సంపాదించిన తెలంగాణ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో కలిసి రాష్ట్రంలో వెంటనే సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసి లోకల్ విద్యార్థుల భవిష్యత్తును ఆదుకోవాలని ఈ అకాడమిక్ సంవత్సరం లోనే అడ్మిషన్లు తీసుకుని న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన తల్లి తండ్రుల ఆవేదనను కూలంకషంగా అధ్యయనం చేసిన అనంతరం సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి ఈ సంవత్సరం నుంచి తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేస్తామని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి లోకల్ సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసి అడ్మిషన్లు తీసుకుని వారికి న్యాయం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు రాము సాగర్, ఐలయ్య, లక్ష్మణ్, మహేష్ స్వప్న, లావణ్య, సునీత, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు





# బిల్లు ప్రభుత్వానికి త్రిల్లు సార్ గారికి

## సంక్షేమ ఆఫీసా లేక చార్జింగ్ స్టేషనా..?

**ప్రభుత్వ కార్యాలయాలు కాస్త చార్జింగ్ స్టేషన్ లా మారిపోతున్నాయా..?**

**దర్జాగా విద్యుత్ చౌర్యం చేస్తూ దొరికిపోయిన కల్వకుర్తి సహాయక సంక్షేమ అధికారి**

**కల్వకుర్తి సహాయక సంక్షేమ అధికారుల రూటే వేరు**

కల్వకుర్తి జూన్ 3 వార్త మిర్రర్ ప్రతినిధి:-నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో సహాయక సాంఘిక సంక్షేమ కార్యాలయం లో ఎలక్ట్రిక్ కారులకు చార్జింగ్ స్టేషన్ అడ్డాగా తయారు చేశారు. అధికారులు దర్జా గా కార్లలో ఇంటి నుంచి బయలుదేరి ఎంచక్కా ఆఫీస్ కార్యాలయాలో విద్యుత్ చౌర్యం చేస్తున్నారు. ఇంటి దగ్గర ఛార్జింగ్ పెడితే వందలు దాటి వేలల్లో బిల్లు వచ్చి తడిసి మోపడౌతుందన్న కారణంతో చూసేవారేవరు అడిగే వారేవరు. అనే ధీమాతో ఎంచాక్క కార్యాలయాల్లోనే చార్జింగ్ స్టేషన్ గా ఏర్పాటు చేసుకున్నారు. పేదవాడికి 200 యూనిట్లు దాటిందంటే చాలు దాదాపు 1000 రూపాయలకు తగ్గకుండా బిల్లులు వేస్తున్న విద్యుత్ శాఖ మరి ఇలా విద్యుత్ చౌర్యం చేస్తున్న అధికార కార్యాలయాల పై విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. చార్జింగ్ స్టేషన్ అడ్డాగా మారిన సహాయ సాంఘిక సంక్షేమ కార్యాలయ అధికారులను ప్రశ్నించేదెవరు చర్యలు తీసుకునేది ఎవరో చూడాల్సిందే...




## టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి బొల్లు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఓయులో ఘనంగా మాజీమంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 3 ...మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు జన్మదినోత్సవ వేడుకలను ఓయూలో టిఆర్ఎస్వి నేతలు ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి బొల్లు నాగరాజు ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీ వేదికగా కేక్ కట్ చేసి అనంతరం నిరుద్యోగ విద్యార్థులకు కాంపిటేటివ్ బుక్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్బంగా బొల్లు నాగరాజు యాదవ్ మాట్లాడుతు హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన తెగును ప్రదర్శించి రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ బాటలో నడిచిన యోధుడన్నారు. సాధించిన తెలంగాణలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా కాళేశ్వరం నిర్మాణంలో కీలక పాత్ర పోషించి సాగునీటి రంగంలో అద్భుతాలను సృష్టించారని తెలిపారు. ఆరోగ్య శాఖ మంత్రి, ఆర్థిక శాఖ మంత్రిగా తెలంగాణ ప్రజల మెచ్చే విధంగా ముందుకు సాగిన నాయకుడు హరీష్ రావు అన్నాడు. నేడు ప్రతిపక్షంలో కూడా ప్రతిక్షణం ప్రజాపక్షమై పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసాలపై ప్రజల పక్షాన యుద్ధం చేస్తున్న ధీరోదాత్తుడు హరీష్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పెద్దమ్మ రమేష్, జంగయ్య, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేందర్ రావు, అవినాష్, ప్రసాద్, ఆదర్శ్, జ్యోతి, సింధు పాల్గొన్నారు




## రాయికల్ మండలంలో రెవిన్యూ సదస్సులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 3 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి లో భాగంగా రాష్ట్రం లోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించుటకు తేదీలను ఖరారు చేయడం జరిగినది. అందులో భాగంగా మంగళవారం రోజున రాయికల్ మండలము లోని కుమ్మరిపెల్లి మరియు తాట్లవాయి గ్రామాలలో నిర్వహించడం నిర్వహించడం జరిగినది. కుమ్మరిపెల్లి గ్రామంలో తహశీల్దార్, జే. గణేష్ మరియు మండల గిర్దావర్-I బి.దేవదాస్ తాట్లవాయి గ్రామంలో మండల గిర్దివార్-II డి.పద్మయ్య, సీనియర్ సహాయకులు పి.రాజలింగం వీరితోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా

## కలిసిన బిజెపి నాయకులు బోల్గం దివాకర్ గౌడ్

కల్వకుర్తి జూన్ 3 వార్త మిర్రర్ ప్రతినిధి:- కేంద్ర బొగ్గుగనుల, మైనింగ్ శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డిని మంగళవారం వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా సమావేశం అయిన బీజేపీ యువనాయకులు బోల్గం దివాకర్ గౌడ్ అలాగే వారితో పార్టీలోని సంస్థాగత విషయాలు మరియు స్థానిక ఎన్నికల కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు శేఖర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి భూ సమస్యలను పరిష్కరించుకోండి పీ.ఏ.సీ.చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం శేరిలింగంపల్లి మండల పరిధిలో 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు జరిగే రెవెన్యూ సదస్సులలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డిలోని వార్డు కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్, తహసిల్దార్ వెంకా రెడ్డి ,కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి , రాగం నాగేందర్ యాదవ్ , నార్నె శ్రీనివాసరావు గార్ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూ భారతి - కొత్త ఆర్ ఓ ఆర్ చట్టమని అందులో భాగంగా భూమి హక్కులు భద్రం.. భూ సమస్యల సత్వర పరిష్కారం.. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు అని పేర్కొన్నారు..భూ భారతి చట్టం.. రైతుల చుట్టమని అన్నారు. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కోసం ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం భూధార్ కార్డుల జారీ చేస్తుందని, రైతులకు ఉచిత న్యాయ సహాయం చేసే విధంగా వెసులుబాటు కల్పిస్తుందని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సస్సులను 3 వ తేదీ నుండి 6వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగునని ,ఉదయం 10 గంటలకు నిర్దేశిత ప్రాంతంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభమవు తాయని గాంధీ వెల్లడించారు. 3వ తేదీన గోపనపల్లి, నల్లగండ్ల, నానక్రాంగూడ గ్రామాలకు సంబంధించి గౌలిదొడ్డిలోని వార్డు కార్యాలయంలో, గుట్టల బేగంపేట్, ఇజ్జత్ నగర్, గఫూర్ నగర్, మాదాపూర్ గ్రామాలకు సంబంధించి మాదాపూర్ డివిజన్ పరిధిలోని కాకతీయ హిల్స్ లో గల వార్డు కార్యాలయంలో 4వ తేదీ ఉదయం 10 గంటలకు రాయదుర్గం కల్వా, రాయదుర్గం పాన్ ముఖా, రాయదుర్గం పైగా, దర్గాహుస్సేన్ షావలి, భాజాగూడా గ్రామాలకు సంబంధించి దర్గా హుస్సేన్ షావలిలోని వార్డు కార్యాలయంలో, మియాపూర్, రామన్నగూడ, మక్తా మహబూబ్ పేట్ గ్రామాలకు సంబంధించి మియాపూర్ లోని మయూరి నగర్ లో గల వార్డు కార్యాలయంలో ప్రారంభ మవుతాయి. 5వ తేదీన ఉదయం 10 గంటలకు శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి, కంచ గచ్చిబౌలి గ్రామాలకు సంబంధించి గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ వార్డు కార్యాలయంలో, తారా నగర్, చందానగర్ గ్రామాలకు సంబంధించి చందానగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ లో గల డివిజన్ వార్డు కార్యాలయంలో ప్రారంభమవుతాయి. చివరగా 6వ తేదీ ఉదయం 10 గంటలకు హాఫీజ్ పేట్, కొత్తగూడ, మదీనగూడ గ్రామాలకు సంబంధించి హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హాఫీజ్ పేట్ లోని వార్డ్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు లు నిర్వహిస్తారు అని ,ఇట్టి సస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు. గ్రామ గ్రామనా ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నారని ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో వారికి ఉన్నటువంటి సమస్యను సంబంధిత అధికారులకు తెలిపినట్లైతే సమస్యను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారని అన్నారు. ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టం రూపొందించారని, ముఖ్య ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టాన్ని ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని పీఏసీచైర్మన్ గాంధీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ భారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2025 లో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు చేస్థాయి అని, భూమి అనేది ఒక రైతు జీవితానికి చాలా పెద్ద ఆధారమని, ముఖ్యంగా భూ భారతి చట్టంలోఅప్పీలు వ్యవస్థ చాలా కీలకమైనది అని,రైతు కు ఒక వేళ అన్యాయం జరిగితే అప్పీల్ చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చు అని, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ ,సి సి ఎల్ ఏ స్థాయిలో అప్పీల్ చేసుకోవచ్చు అని,భూమి హక్కులను రక్షించడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని తెలంగాణ భూభారతి చట్టం ద్వార భూమి రిజిస్ట్రేషన్ రికార్డుల నిర్వహణను పూర్తిగా పారదర్శకంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనానికి అనుగుణంగా తీర్చిదిద్దామన్నారు ఇకపై భూవివాదాలకు స్థానం లేకుండా భద్రమైన భూమి హక్కులు అందరికీ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చైర్మన్ గాంధీ తెలియచేసారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని,ఈ చట్టంతో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించు కోవచ్చున్నారు, పెండింగ్‌లో ఉన్న సాదా బైనా మాలు సైతం భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చున్నారు. జూన్ నెల నుంచి తహసీల్దార్లు మం డలంలోని ప్రతీ గ్రామంలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూసమస్యలపై అవగా హన కల్పించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు, రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందన్నారు. గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు..లేదంటే ఆర్డీవో,కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చున్నారు,భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పీ ఏ సీ చైర్మన్ గాంధీ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్.ఐ. చంద్రారెడ్డి, అధికారులు మరియు నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నోటిఫికేషన్లు వచ్చేదా.. చచ్చేదా.. తేల్చుకుంటాం: మోతిలాల్ నాయక్

## ఓయూలో నిరుద్యోగుల భారీ ర్యాలీ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 3 ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 18 లోపు నిరుద్యోగులకు జాబ్ నోటిఫికేషన్లు విడుదల చేయని పక్షంలో 18వ తేదీన ఆమరణ నిరాహారదీక్షకు కూర్చుంటానని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతిలాల్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ నోటిఫికేషన్ లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ మెయిన్ లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు వంద మందికి పైగా నిరుద్యోగులతో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆవిర్భావ దినోత్సవం రోజున జాబ్ నోటిఫికేషన్ లను విడుదల చేస్తుందని నిరుద్యోగులు వేచి చూసారని అన్నారు. కానీ ప్రభుత్వం నియామకాల ఊసే ఎత్తలేదని నిరుద్యోగులకు చివరికి నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూసి నిరుద్యోగుల కళ్ళు కాయలు కాస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిరుద్యోగుల నోట్లో మట్టి కొడుతుందని ఇది సమంజసమేనా అంటూ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అన్ని నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల అన్ని విద్యార్థి సంఘాలను, కుల సంఘాలను, రాజకీయ పార్టీలను ఏకం చేసి పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమ తరహా మరో ఉద్యమాన్ని మొదలుపెడతామని హెచ్చరించారు. నియామకాల కోసం మాత్రమే ఉద్యమాన్ని చేపడతామని అన్నారు. అన్ని జిల్లా లైబ్రరీలో నిరుద్యోగులు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, అన్ని యూనివర్సిటీలలో పెద్ద ఎత్తున నిరుద్యోగులు తరలివచ్చి ర్యాలీలు చేయాలని పిలుపునిచ్చారు. ఈసారి ఉద్యోగ నోటిఫికేషన్లు వచ్చేదా.. చచ్చేదా.. తేల్చుకుంటామని అన్నారు.

# అధిక దిగుబడి సాధించేందుకు నాణ్యమైన విత్తనాలు అవసరం

## ::: ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, జూన్ 3:- (వార్త మిర్రర్) అధిక దిగుబడి సాధించేందుకు సాగుకు నీరు ఎంత అవసరమో నాణ్యమైన విత్తనాలు అవసరమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే లక్ష్యంగా రైతులతో కలిసి నిర్వహించిన నాణ్యమైన విత్తనం రైతన్న నేస్తంలో భాగంగా మిర్యాలగూడ రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముక్క లాంటి వారన్నారు. ముఖ్యంగా మిర్యాలగూడ నియోజకవర్గం మన దేశానికే అన్నపూర్ణ లాంటిది.. నియోజకవర్గంలో వ్యవసాయం పైనే ముఖ్యంగా సాగర్ ఎడమ కాలువ ఉండటం వలన వరి సాగుపైనే ఆధారపడే రైతులు అధికంగా ఉన్నారు. రైతుకి అధిక దిగుబడి రావాలి అంటే నీరు ఎంత ముఖ్యమో సరైన విత్తనం కూడా అంటే ముఖ్యం అందుకే రైతులకు అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అందిస్తే రైతులు మరింత లాభపడే అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వినూత్న పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కూడా రైతన్నల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న విత్తనాలను రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతు సోదరులకు తక్కువ ధరకే అందజేయాలని ఆయన కోరారు. జూన్ 12న ఏరువాక పౌర్ణమి నాడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో ప్రతీ ఒక్క రైతు నాగలి కట్టి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డి.సైదానాయక్, మండల వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, గుండు నరేందర్, ఎస్కే జిందా, పోలగాని శ్రీనివాస్ ఎస్.శంకర్ రెడ్డి, చంద్రారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చల్లారెడ్డి, ధర్మానాయక్, సూర్యనాయక్ బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

### ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలను నిర్వహించిన సీనియర్ బి ఆర్ ఎస్ నాయకుడు మాధవరం నరసింహారావు

ఎల్బీనగర్, 3 జూన్ : మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు పుట్టినరోజు వేడుకలను బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ లో ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యూత్ ఇంచార్జ్, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు మాధవరం నరసింహారావు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను కార్యకర్తలు హరీష్ రావు అభిమానుల మధ్య భారీ కేకును కట్ చేయించి ఘనంగా జరుపుకున్నారు . ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కావేటి రమేష్, బొమ్మిడి ప్రవీణ్ రెడ్డి, హరీష్ రావు, కోట్ల ప్రశాంత్ రావు, చేగోరి భాస్కర్, మేకల శ్రీకాంత్, శివ, రఘు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## భూభారతి రెవెన్యూ సదస్సులను పరిశీలించిన

### : సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ జూన్ 3:-( వార్త మిర్రర్) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెవిన్యూ సదస్సులను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ మంగళవారం మిర్యాలగూడ మండలం తుంగపాడు, తక్కెళ్లపాడు గ్రామపంచాయతీల్లో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూభారతి, భూమి హక్కుల చట్టం గురించి వివరించారు. భూ ఆస్తి మార్పిడి, నిషేధిత జాబితానుండి భూములు తొలగింపు, సాదా బైనామా తదితర సమస్యలు రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలని సదస్సులో పాల్గొన్న రైతులను కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ టి. రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ ఎం.వాసవి, జూనియర్ అసిస్టెంట్ కె.అనితలున్నారు.



## ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టర్ సీజ్ ఇద్దరిపై కేసు నమోదు

మిర్యాలగూడ , జూన్ 3:-( వార్త మిర్రర్) నమ్మదగిన సమాచారం మేరకు మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామశివారులో మంగళవారం మధ్యాహ్నం అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం మేరకు తడకమళ్ళ గ్రామశివారులో పెట్రోలింగ్ సిబ్బంది వెళ్లగా ఒక ట్రాక్టర్లో ఇసుక నింపుకొని వస్తూ పోలీసులను చూసి ట్రాక్టర్ ను వదిలి పారిపోయారన్నారు. ట్రాక్టర్ కు ఎటువంటి నెంబర్ లు లేవన్నారు. ట్రాక్టర్ డ్రైవరు, యాజమాని వివరాలు తెలుసుకోనగా నేరేడుచర్ల మండలం దాచారం గ్రామానికి చెందిన పేర్ల కార్తీక్ దని తెలిసినదన్నారు. ట్రాక్టర్ను పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్ యాజమానిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు



## ప్రముఖ న్యాయవాది జ్యోతి హర్ష ఆధ్వర్యంలో ఓయులో ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 3 ...మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని హరీష్ అన్న వీర అభిమాని అడ్వకేట్ జ్యోతి అర్ష ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో కేక్ కట్ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా జ్యోతి మాట్లాడుతు హరీష్ రావు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్రపోషించారాని తెలంగాణ సాధన కోసం తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాడారు సాధించిన తెలంగాణలో ఇరిగేషన్ మంత్రిగా దేశానికే ఆదర్శమైన కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కీలక భూమిక పోషించి బంగారు తెలంగాణ నిర్మాణానికి బాటలు వేశారు అలాగే ఆరోగ్యశాఖ మంత్రిగా పేద ప్రజల మన్నలను పొందారని పేర్కొన్నారు. నిత్యం ప్రజా సేవలో ఉంటూ పని రాక్షసుడుగా పేరు పొందారు ప్రస్తుతం ప్రతిపక్షంలో నిత్యం ప్రజాసమస్యలపై కాంగ్రెస్ కుట్రలపై అడుగడుగునా ప్రజాపక్షమై పోరాడుతున్న యోధుడు హరీష్ రావు అని జ్యోతి హరీష్ రావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి కాటం టిఎస్ యు స్టేట్ ప్రెసిడెంట్ నల్లగొండ అంజి, మురళి,పెద్ద రమేష్,శిగవెంకటేష్,శశిపాల్, నాగేందర్, అవినాష్, తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు లాలాపేట్ సంగం అదనపు ఫ్లోర్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 3..లాలాపేట్ మున్నూరు కాపు సంఘం అదనపు ఫ్లోర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సంఘం ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు మున్నూరు కాపు సంఘం లాలాపేట్ అధ్యక్షుడు సి.ఆర్శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు. గర్ష మోహన్, మడ ప్రమోద్, చెల్మల రాజు, పొట్లచెరువు ముత్యాలు,ఆకుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలి

### టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కర్ల యాదయ్య

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 03 : మన ఊరి పిల్లల్ని మన ఊరి ప్రభుత్వ బడిలోనే చేర్పించి చదివించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు ముక్కర్ల యాదయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యార్థుల ఎన్రోల్మెంట్ ప్రచార జాతా భువనగిరి కలెక్టర్ ఎం హనుమంతరావు చేతులమీదుగా ప్రారంభమైనది. రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా సాగనున్నది. ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు యూనిఫామ్స్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం మూడు రోజులు కోడిగుడ్లు, మూడు రోజులు రాగిజావ అందించబడుతుందని, డిజిటల్ బోధన జరుగుతుందని, విశాలమైన ఆట స్థలం, పక్కా తరగతి గదులు, సౌకర్యాలు ఉంటాయని ఖర్చు భారాలు లేకుండా పిల్లలందరినీ చేర్పించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చే విద్యా బోధన ఉంటుందని అందుకే ప్రభుత్వ బడులలో విద్యార్థులు నమోదును పెంచి పాఠశాలలను పరిరక్షించుకుందామని ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు గోశిక కరుణాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రధాన కార్యదర్శి మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు మమత, జిల్లా కోశాధికారి బొమ్మగాని ముత్యాలు, జిల్లా కార్యదర్శులు సుధర్మారెడ్డి, కంచి రవికుమార్, వెంకట్ రెడ్డి, బండ నర్సిరెడ్డి, దొడ్డి రవి, గోపికృష్ణ, మంకాల కుమారస్వామి, నీలం శేఖర్, మధు బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఎస్ పరమేశం, మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ జగన్, మండల కోశాధికారి షరీఫ్, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, ప్రాథమిక పాఠశాల తంగడిపల్లి ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు బత్తుల దశరథ, కృష్ణయ్య, డివైఎఫ్ఐ నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండ సిపిఐ జెండా

### పల్లా వెంకట్ రెడ్డి సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు




దేవరకొండ జూన్ 03 వార్త మిర్రర్ :ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా ప్రజలకు అండగా సిపిఐ జెండా నిలబడి పోరాడుతుందని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు దేవరకొండ మండలం గొట్టుముక్కల లో జరిగిన సీపీఐ దేవరకొండ మండల 14వ మహాసభ లో ముఖ్య అతిథిగా హాజరైన పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా, ప్రజా సమస్యలే అజెండాగా నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడే పార్టీ సిపిఐ అని, శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని దున్నేవాడికి భూమి కావాలని, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించినపార్టీ సిపిఐ అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలతో ప్రజా సమస్యలను విస్మరించి పెట్టుబడిదారుల కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే వాటిని అదుపు చేయకుండా పేదవారి నడ్డి విరిచే విదంగా మళ్ళీ సిలిండర్ ధర పెంచడం అన్యాయమని అన్నారు. పండించిన పంట కు గిట్టుబాటు ధర మరియు, ఎరువులు విత్తనాలు సబ్సిడి మీద ఇవ్వాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన కోరారు. నల్లగొండ ఎమ్మెల్సీ సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటీ సత్యంసిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ ప్రధాన సమస్య అయిన పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేసి నియోజకవర్గాన్ని సాగునీరు అందించాలని కోరారు. నాకిలీ విత్తనాలు అరికట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని కోరారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించుటకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆ అంజయ్య నాయక్ మండల కార్యదర్శి దేపా సుదర్శన్ రెడ్డి మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వి ఆంజనేయులు, మాజీ ఎంపీపీ పల్లా సులోచన, పళ్ళ రంగారెడ్డి రామిరెడ్డి యాదయ్య వెంకట్ రాములు అనిత జ్యోతిబసు నగేష్, వెంకటేశ్వరరావు గోపి, పుల్లయ్య పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని ఆర్డీవోకు వినతి

### తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్



దేవరకొండ జూన్ 03 వార్త మిర్రర్ ప్రైవేట్ కార్పొరేటు పాఠశాలలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా 25 శాతం సీట్లు విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మంగళవారం నాడు దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో సూపర్డెంట్ పద్మ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 93 వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 (5) ప్రకారం ప్రైవేట్ రంగంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు రిజర్వేషన్ అమలు చేయడం కోసం స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిర్దిష్టమైన చర్యలు లేకపోవడం వలన దళిత గిరిజన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థ ప్రభుత్వం నుంచి అనుమతి పొంది ప్రజల యొక్క వనరులను ఉపయోగించుకుని ధనార్జన ధ్యేయంగా కోట్లాది రూపాయలు లాభాలు గడుస్తున్నాయని తప్ప సమాజ అభివృద్ధికి ఉపయోగపడుతున్న దాఖలాలు ఎక్కడ కనబడం లేదని అన్నారు జార?ండ్ మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో అమలు జరుగుతుందని మన రాష్ట్రంలో కూడా అమలు చేసే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు లేని పక్షంలో పెద్ద ఎత్తున చైతన్యం కార్యక్రమాలు తీసుకొని చట్టాన్ని అమలయింతవరకు కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీను నాయక్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ ప్రాజెక్టను పూర్తి చేసి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించాలి!

### నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించాలి.. బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లాకు కరువును తరిమి కొట్టేందుకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1,652.26 కోట్లతో బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టింది. రిజర్వాయర్ నిర్మాణ పనులు ఇప్పటికే 90 శాతం పూర్తయ్యాయి. నీటిని నిల్వ చేయాలంటే బీఎన్ తిమ్మాపూర్ గ్రామాన్ని అక్కడి నుంచి తరలించాల్సి ఉన్నది. ఈ క్రమంలో తమ భూములకు నష్టపరిహారం, పునరావాసం కల్పిస్తేనే ఖాళీ చేస్తామని ఆ గ్రామస్తులు పట్టుబడుతున్నారు. నిర్వాసితుల కోసం రూ.150 కోట్లు అవసరమని అధికారులు చెబుతున్నారు. అవి వస్తేనే మిగతా పనులు వేగవంతం కానున్నాయి. కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో ఆ నిధులను విడుదల చేయాలని నిర్వాసితులు కోరుతున్నారు అని అన్నారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్,

**ప్రజా భవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు.**

బస్వాపూర్ ప్రాజెక్ట్ 11.39 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఆలేరు, భువనగిరి, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల్లోని 2.50లక్షల ఎకరాలకు కాళేశ్వరం జలాలు అందనున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ 16వ ప్యాకేజీలో భాగంగా 11.39 టీఎంసీల సామర్థ్యంతో జిల్లాలో బస్వాపూర్ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.1652.26 కోట్లు కేటాయించింది. ఇప్పటి వరకు రూ.1557.69 కోట్ల పనులు పూర్తయ్యాయి. మొత్తం జలాశయం, ఎగువ, దిగువ కాల్వలు నిర్మించేందుకు 5,891 ఎకరాల భూసేకరణ చేపట్టారు. బస్వాపూర్‌లోని నీటిని దిగువ భాగానికి మళ్లించేందుకు ప్రధాన కాల్వతోపాటు ఆయా ప్రాంతాలకు డిస్ట్రిబ్యూటర్, మైనర్, సబ్ మైనర్ కాల్వలను నిర్మిస్తున్నారు. మొత్తం 13 డిస్ట్రిబ్యూటర్ కాల్వలను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి డిస్ట్రిబ్యూటర్ కెనాల్ ద్వారా ఆయా ప్రాంతాలకు సాగు నీరు అందేలా మైనర్లు, సబ్ మైనర్లు, క్రాస్ రెగ్యులేటర్ల నిర్మాణం చేపట్టారు.




**పునరావాసం కల్పిస్తేనే..**

రిజర్వాయర్ నిర్మాణంతో బీఎన్ తిమ్మాపూర్, లక్ష్మీనాయక్ తండా, చొంగల్‌నాయక్‌తండా పూర్తిగా మునిగిపోతున్నాయి. అందుకోసం సామాజిక, ఆర్థిక, సమగ్ర కుటుంబ సర్వేను పూర్తి చేశారు. బీఎన్ తిమ్మాపూర్‌లో మొత్తం 585 ఇండ్లకు సంబంధించి పరిహారం చెల్లించాల్సి ఉంది. గ్రామాన్ని ఖాళీ చేయాలంటే నిర్వాసితులకు పరిహారం జమ చేయాలి. అప్పుడే తాము ఖాళీ చేస్తామని బాధితులు చెబుతున్నారు. ఇందుకోసం రూ.95 కోట్లు, వేరే ప్రాంతంలో పునరావాసం కల్పించేందుందుకు రూ.45 కోట్లు కావాలి. మొత్తంగా సుమారు 140 కోట్లు అవసరమవుతాయని అధికారులు గతంలోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అయితే ఎన్నికల కోడ్ రావడంతో అది పెండింగ్ పడింది. కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో ఆ నిధులను విడుదల చేయాలని నిర్వాసితులు కోరుతున్నారు. ఇటీవల ప్రజాభవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. చెల్లింపులన్నీ బీఆర్ఎస్ హయాంలోనే.. బస్వాపూర్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఇప్పటికే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులు పూర్తయ్యాయి. భువనగిరి మండలం బీఎన్ తిమ్మాపూర్, యాదగిరిగుట్ట మండలం, లప్పానాయక్ తండాకు ప్యాకేజీ పూర్తయ్యింది. ఈ ప్యాకేజీలో భాగంగా ఒక్కో కుటుంబానికి రూ.7.60 లక్షలను ప్రభుత్వం అందించింది. ఇంట్లో మేజర్ పిల్లలు ఉన్నా.. వారికి కూడా ప్యాకేజీ వర్తింపజేసింది. బీఎన్ తిమ్మాపూర్‌లో మొదటి విడుతలో రూ.50 కోట్లతో 655 మందికి, రెండో విడుతలో 401మందికి రూ.33 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసింది. పునరావాసం కింద ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకు భువనగిరి మండలం హుస్నాబాద్‌లో సర్వే నంబర్ 107లో 1,056 మందికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి 200 గజాలు ఇచ్చారు.

**నృసింహసాగర్‌తో 2.50 లక్షల ఎకరాలకు కాళేశ్వరం జలాలు**

నృసింహసాగర్ రిజర్వాయర్‌తో యాదాద్రి భువనగిరి జిల్లాతోపాటు నల్లగొండ జిల్లాలోని పలు మండలాలు సస్యశ్యామలం కానున్నాయి. సాగునీటితోపాటు తాగునీరు కూడా అందనున్నది. జిల్లాలోని ఆలేరు, భువనగిరి నియోజవర్గాలతోపాటు మోత్కూరు, నల్లగొండ జిల్లాలోని రామన్నపేట, చిట్యాల, చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం మండలాలకు సాగునీరు అందనున్నది. మరోవైపు నృసింహ రిజర్వాయర్ ప్రాంతం పర్యాటకంగా కూడా ప్రఖ్యాతిగాంచనున్నది. ఇక్కడ బోటింగ్, పార్కులు, మ్యూజికల్ ఫౌంటేన్లు ఏర్పాటు చేయాలని గతంలోనే ప్రణాళికలు చేశారు. ఎక్కడైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణానికి సిద్ధంగా ఉన్న పనులను ప్రారంభించి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## తెలంగాణ రాష్ట్ర మ్యారేజ్ బ్యూరోస్ యాదాద్రి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 03 : టి ఎస్ ఎం బి డబ్ల్యు ఏ నూతన యాదాద్రి భువనగిరి జిల్లా, మునుగోడు, ఆలేరు నియోజక వర్గాల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ముఖ్య అతిథులుగా టీ ఎస్ ఎం బి డబ్ల్యూ ఏ వ్యవస్థాపకులు శికిలం బట్ల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు నరాల రుక్మారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుణ గంటి రాము గౌడ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చంద్రకళ, ఉపాధ్యక్షురాలు జక్కిల లలిత పాల్గొని నూతన కమిటీలను నియమించడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఈసం యాదగిరి, ఉపాధ్యక్షులు సీత శంకర్, ప్రధాన కార్యదర్శి ముత్యాల శివశంకర్, కోశాధికారి ఈసం రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తుల పరమేష్ లను ఎన్నుకోవడం జరిగింది.



## పెన్నార్‌కు 682 కోట్ల ఆర్డర్

హైదరాబాద్, మే 9:పెన్నార్‌కు మరో రూ.682 కోట్ల విలువైన ఆర్డర్లు ఆకట్టుకోగలిగింది. ఈ ఆర్డర్లు టాటా స్టీల్, హిందుస్థాన్ కోకాకోలా, ఏపీఐ స్కాడ్ ప్రాసెసింగ్, జిమ్ ల్యాబోల నుంచి వచ్చాయని పేర్కొంది. అలాగే రైల్వే వర్టికల్‌కు ఐసీఎఫ్, రైట్స్, ఒరియంటల్, ఎస్సీఆర్, ఈసీఆర్‌ల నుంచి ఆర్డర్లు వచ్చాయని వెల్లడించింది.